ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ :03-10.2025 సమయం :12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎనిమిది శాతం జిడిపి వృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
2. 2025 సామాజిక భద్రతలో అత్యుత్తమ పనితీరుకు గాను భారత్ కు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సామాజిక భద్రతా సంఘం ఐఎస్ఎస్ఏ అవార్డు లభించింది.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 11వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది.
4. అహ్మదాబాద్‌లో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రెండవ రోజు భోజన విరామ సమయానికి భారత్ 3 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది.

---------------------

## SITHARAMAN-KAUTILYA CONCLAVE

వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి 8 శాతం జిడిపి వృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన కౌటిల్య ఆర్థిక సదస్సు ప్రారంభోత్సవంలో సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్న ఈ సమయంలో భారతదేశ వృద్ధి స్వదేశీ అంశాలపై ఆధారపడి ఉందని, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం భారత్ కు ఉందని, సీతారామన్ అన్నారు.

## S/B NIRMALA SEETHARAMAN

దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని చెప్తూ ఆర్థిక మంత్రి... భారత్ స్థిరమైన ఆర్థిక వృద్ధిని కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోలిక, రాజకీయ వివాదలు తీవ్రమవుతున్న ఈ సమయంలో ప్రస్తుత అవసరాలను తీర్చడానికి ప్రపంచ సంస్థలలో సంస్కరణలు అవసరమని మంత్రి చెప్పారు.

## S/B NIRMALA SEETHARAMAN

**NSD**

-------------------

**REV. INDIA-ISSA AWARD**

2025 సామాజిక భద్రతలో అత్యుత్తమ పనితీరుకు గాను భారత్ కు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సామాజిక భద్రతా సంఘం (ISSA) అవార్డు లభించింది. ఈరోజు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన ISSA ప్రపంచ సామాజిక భద్రతా సదస్సులో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి పౌరుడికి సామాజిక సంక్షేమాన్ని అందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషికి ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. దేశంలోని పటిష్టమైన డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు సామాజిక భద్రతా ప్రయోజనాలను సమర్ధవంతంగా అందిస్తాయని మంత్రి అన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ గురించి ప్రస్తావిస్తూ మంత్రి... ప్రపంచంలోనే అత్యంత వేగంగా 2015లో 19 శాతం నుండి 2025లో 64.3 శాతానికి ఈశ్రమ్ పోర్టల్ సేవలు అందాయని, ఇది 940 మిలియన్లకు పైగా పౌరులకు సామాజిక భద్రతాను అందించిందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన పరివర్తనాత్మక ఈ-శ్రమ్ పోర్టల్ ను ISSA ప్రశంసించిందని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సామాజిక రక్షణ వ్యవస్థలలో దేశం సాధించిన అసాధారణ పురోగతికి ఈ అవార్డు గుర్తింపని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------

**BILL GATES –INDIA**

ఆవిష్కరణల్లో భారత్ అగ్రగామి దేశంగా నిలుస్తోందని, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలకు ప్రయోజనం చేకూర్చే సామర్థ్యం భారత్ కలిగి ఉందని మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ కొనియాడారు. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో సియాటిల్‌లోని ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన కార్యక్రమంలో బిల్ గెట్స్ ప్రసంగిస్తూ.... 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధనలో భారత్ తో భాగస్వామ్యం కొనసాగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా బిల్ గేట్స్ ఫౌండేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, కళలను ప్రదర్శించారు.

**NSD**

-------------------

**PUTIN – INDIA**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది డిసెంబర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వార్షిక సదస్సులో పాల్గొనేందుకు భారత్ కు రానున్నారు. నూతన సంవత్సరానికి ముందు ఈ పర్యటన జరుగుతుందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ధృవీకరించారు. 2022 ప్రారంభంలో ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత, రష్యా అధ్యక్షుడు భారత్ లో చేస్తున్న తొలి పర్యటన ఇది.

**NSD**

-------------------

**Russia**

కాగా ఈ ఏడాది డిసెంబర్ లో భారత్ లో పర్యటించేందుకు, రష్యా విశ్వసనీయ భాగస్వామి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలుసుకునేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ పేర్కొన్నారు. సోచిలో 2025 వాల్డాయి డిస్కషన్ క్లబ్ సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ... భారత్ పై మాస్కో దీర్ఘకాలికి విశ్వాసాన్ని

పునరుద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  సహేతుకమైన, తెలివైన నాయకుడని దేశ ప్రజల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్న నాయకుడని రష్యా అధ్యక్షుడు అభివర్ణించారు. భారత్ తో రష్యాకు ఉన్న ప్రత్యేక చారిత్రాత్మక సంబంధాలను ప్రశంసించారు. ఇరు దేశాల మధ్య ప్రయోజనకరమైన వాణిజ్య సంబంధాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. లాజిస్టిక్ సవాళ్లు, ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడం, సరిహద్దు వివాదాలపై కొత్త పరిష్కారాలను కనుగొనడం వంటి కీలక అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని పుచిన్ పేర్కొన్నారు.

**NSD**

-------------------

**Chhattisgarh  Maoists**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న 103 మంది మావోయిస్టులు భద్రతా దళాల ముందు లొంగిపోయారు. వీరిలో 23 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 49 మంది మావోయిస్టులపై కోటి ఆరు లక్షల రూపాయలకు పైగా రివార్డు ఉంది. చాలా సంవత్సరాలుగా వారు వివిధ మావోయిస్టు సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారని గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరావాస పథకం కింద లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు యాభై వేల రూపాయల ప్రోత్సాహక మొత్తాన్ని  అందించింది. కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 410 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 421 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్‌కౌంటర్లలో 137 మంది మరణించారు.

**NSD**

-------------------

**Bihar  Mukhiya Mantri Mahila Rozgar Yojana**

బీహార్ రాష్ట్రంలో ఇటీవల ప్రారంభించిన ముఖ్యమంత్రి మంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద ఈరోజు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 25 లక్షల మంది మహిళా లబ్ధిదారుల

బ్యాంకు ఖాతాల్లో ఒక్కొక్కరికి 10 వేల రూపాయల మొత్తాన్ని జమ చేశారు. మొత్తం 2 వేల 500 కోట్ల రూపాయలను ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా జన చేశారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఈ పథకం లబ్దిదారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించారు. కాగా మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద విజయవంతంగా వ్యాపారాలు నిర్వహించే మహిళలకు 2 లక్షల రూపాయల వరకు అదనపు సహాయం అందిస్తారని గ్రామీణాబివృద్ధి శాఖ తెలిపింది.

**NSD**

-------------------

**MANN KI BAAT 11 YEARS**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ నేటితో 11వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2014 అక్టోబర్ 3వ తేదీన విజయదశమి సందర్భంగా . 'మన్ కీ బాత్' మొదటి ఎపిసోడ్ ను ప్రసారం చేశారు. కాగా ఇటీవల, మన్ కీ బాత్ కార్యక్రమం 126 సంచికలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మన్ కీ బాత్ కేవలం రేడియో కార్యక్రమంగా మాత్రమే కాకుండా, దేశ సాంస్కృతిక, సామాజిక పరివర్తనకు చిహ్నంగా నిలిచింది. ఇది ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ.. సామాజిక మార్పును ప్రేరేపించింది.

**NSD**

-------------------

**J&K-NORTHERN RAILWAY**

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా - బనిహాల్ - కత్రా మధ్య ప్రత్యేక రైల్ సేవలను రేపటి నుండి నాలుగు రోజుల పాటు ఉత్తర రైల్వే జమ్ము డివిజన్ పొడిగించింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కాగా అంతకుముందు సెప్టెంబర్ 19 నుండి 15 రోజుల పాటు శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా - బనిహాల్ - కత్రా మధ్య

ప్రత్యేక రైలును నడిపిన విషంయ తెలిసిందే... సమాచారం కోసం ప్రయాణీకులు భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా టోల్ ఫ్రీ నంబర్ 139ని సంప్రదించాలని అదికారులు తెలిపారు.

**NSD**

-------------------

**Ladakh Union Territory**

లద్దాక్ కేంద్రపాలిత ప్రాంతంలోని లేహ్ జిల్లాలో ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాల వరకు అన్ని పాఠశాలలను ఈ రోజు తిరిగి ప్రారంభించారు. ఈ మేరకు లేహ్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 24 నుండి భారత్ న్యాయ సంహిత సెక్షన్ 163 విధించిన తొమ్మిది రోజుల తర్వాత, ప్రజా రవాణా కోసం మినీ బస్సులు ఇతర వాహనాలను నడిపేందుకు మేజిస్ట్రేట్ అనుమతిచ్చారు. కాగా BNSS 163 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు ఉత్తర్వులో స్పష్టం చేశారు. ప్రజలు ఈ సెక్షన్ నిబంధనలను పాటించాలని సూచించారు.

**NSD**

-------------------

**CRICKET IND VS WI**

అహ్మదాబాద్‌లో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రెండవ రోజు భోజన విరామ సమయానికి భారత్ 3 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో KL రాహుల్ సెంచరీ సాధించాడు. కాగా నిన్న వెస్టిండీస్ తన తొలి ఇన్నింగ్స్ లో 162 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే... కాగా ప్రస్తుతం భారత్ 56 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

**NSD**

-------------------

**REV. IMD WEATHER**

బీహార్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది. అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లో కూడా ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని **IMD** తెలిపింది.

**NSD**

-------------------

**BHUPENDRA** **DP-I**
**03.10.2025**

**SITHARAMAN-KAUTILYA CONCLAVE (EARLY)**

Finance Minister Nirmala Sitharaman today highlighted the need for eight per cent GDP growth to meet the goal of Viksit Bharat. Addressing the inaugural session of the Kautilya Economic Conclave in New Delhi, Ms Sitharaman said, country's growth is firmly anchored in its domestic factors amid global volatility. She underlined that country's capacity to absorb global shocks is strong.

The Minister also underscored that the Indian economy is resilient and continues to grow sustainably. She further highlighted that geopolitical conflicts are intensifying globally, calling for reforms at global institutions to meet current needs.

**(S/B-SITHARAMAN)**

**<><>BHANU/PH/PALLAVI/1031**

**REV. INDIA-ISSA AWARD**

India has been conferred upon the prestigious International Social Security Association (ISSA) Award for Outstanding Achievement in Social Security 2025. Union Minister for Labour and Employment Mansukh Mandaviya recieved the award at ISSA World Social Security Forum in Kuala Lumpur, Malaysia today. After Receiving the award Dr Mandaviya said, this award is a testament to the efforts of Prime Minister Narendra

Modi in ensuring social welfare for every citizen. The minister highlighted the country's robust digital public infrastructure ensuring efficient last mile delivery of social security benefits. Referring to e-Shram portal, the Minister said that the country has witnessed fastest expansions of social security coverage in the world, rising from 19 per cent in 2015 to 64.3 per cent in 2025, covering more than 940 million citizens.

The Ministry of Labour and Employment said that ISSA has lauded the government's transformative e-Shram portal initiative, with over 300 million unorganised sector workers registered in four years. It stated that this award recognizes country's exceptional progress in social protection systems globally. Being the fifth recipient of this award since its inception, India joins the leading countries across the globe in the field of Social Protection coverage.

**BS** **DP-II** **03.10.2025**

**BILL GATES -INDIA**

Microsoft co-founder Bill Gates lauded India as a global leader in innovation, noting that its pioneering solutions have the potential to benefit millions of lives across the Global South.

Addressing the event organised by the Indian Consulate General in Seattle in partnership with the Gates Foundation, Mr Gates expressed hope to continue partnering with India on its journey towards Viksit Bharat 2047.

The event was also attended by the senior leadership of Washington and the Seattle City government. Held at the Bill Gates Foundation, on the occasion of the 156th birth anniversary of Mahatma Gandhi, it showcased Indian culture, arts, and cuisine.

<><><>

**SANJEEV/IANS/1140/HRS**

Russian President Vladimir Putin will visit India in December for an annual summit with Prime Minister Narendra Modi, according to the Kremlin. Kremlin spokesman Dmitry Peskov confirmed that the visit is scheduled to take place before the New Year. The spokesman added that preparations for the visit are in full swing. This will be the Russian

leader's first visit to India since the start of the Ukraine conflict in early 2022.

**<><><>**

The Russian President has said he is looking forward to his upcoming visit to India early December and meeting with his dear friend and Russia's trustworthy partner, Prime Minister Modi. Speaking at the 2025 Valdai Discussion Club meeting in Sochi, President Putin reaffirmed Moscow's long-standing trust in New Delhi and described Prime Minister Modi as a very reasonable, wise leader, strongly oriented toward the interests of his nation. He praised special relations with India rooted in historical ties dating back to the Soviet era. Noting that current trade turnover between the two countries falls short of its true potential, President Putin emphasized the need to build effective, mutually beneficial trade ties. He said the focus now must be on resolving key issues in order to unlock greater opportunities. This includes addressing logistics challenges, improving financing mechanisms, and finding new solutions for cross-border payments within the bricks instruments, on bilateral basis, using the rupee or a third country currency or using the electronic payment methods.

**<><><>**

In Chhattisgarh, 103 Maoists, including 23 women, surrendered before security forces in Bijapur district yesterday. Out of these, 49 Maoists carried a combined reward of over one crore six lakh rupees on their heads. They had been associated with various Maoist outfits for several years. Under the State Government's rehabilitation policy, each surrendered Maoist was given an incentive amount of fifty thousand rupees. With this, a total of 410 Maoists have surrendered in the district so far this year. In addition to this, 421 Maoists have been arrested, and 137 killed in separate encounters.

**<><><>**

**BS** **DP-I**

**03.10.2025**

**MANN KI BAAT 11 YEARS**

Prime Minister Narendra Modi's monthly radio program, Mann Ki Baat, has completed its 11th year today. The first episode of 'Mann Ki Baat' was broadcast on 3rd October in 2014, on the occasion of

Vijayadashami. Recently, Prime Minister Narendra Modi has addressed the nation in 126 episodes of the program.

This program is not just a radio show, but a symbol of cultural and social transformation, which has reached every corner of the country. It establishes a direct dialogue between the government and citizens, inspires social change, and strengthens national unity. 'Mann Ki Baat' has not only transformed policies into people's movements, but has also demonstrated how a leader's voice can reach every part of the nation.

**RAHISUDDIEN/1100**

**DAY BIHAR SCHEME NITISH**

Bihar Chief Minister Nitish Kumar today transferred an amount of 10 thousand rupees each into the bank accounts of 25 lakh women beneficiaries under the recently launched Mukhyamantri Mahila Rozgar Yojana. A total of two thousand 500 crore rupees was transferred through Direct Benefit Transfer (DBT).

Mr. Kumar also interacted with beneficiaries of the scheme through video conferencing from different parts of the state. He said the objective of the scheme is to provide financial assistance to women who are interested in self-employment and in running small businesses. The Chief Minister informed that one crore beneficiaries have already received 10 thousand rupees each to start small businesses. Those who successfully run their enterprises will be eligible to receive additional assistance of up to two lakh rupees.

**<><><>**

**BS::CR** **DP-I**

**03.10.2025**

**J&K-NORTHERN RAILWAY**

The Jammu Division of Northern Railway has extended the services of special train between Shri Mata Vaishno Devi Katra - Banihal - Katra for four days starting from tomorrow. The decision was taken to meet the increasing passenger demand and ensure smooth travel.

A special train between Shri Mata Vaishno Devi Katra - Banihal - Katra was operated for 15 days from 19th September. Passengers have been requested to consult the Indian Railways website or the official passenger enquiry number 139 for travel-related information.

**N.GULSHAN RAINA/ JAMMU/ MAIL/ 1042**

**<><><>**

In Leh district of Ladakh Union Territory, all schools from Kindergarten to upper primary school have been reopened. The Leh District Magistrate has granted the permission in this regard along with the plying of mini buses and other vehicles for public transport after nine days of imposition of Bharat Nyay Samhita Section 163 since 24th of last month. However, the authorities have made clear in its order about the continuous enforcement of 163 section of BNSS and people are advised to adhere the provisions of the section.

**<><><>**

India Meteorological Department (IMD) has issued a red color warning for very heavy to extremely heavy rainfall in Bihar today. Normal life has been severely disrupted in several parts of Bihar following continuous rain over the past 24 hours in the state.